

ఘనంగా హనుమాన్ జయంతి


హనుమంతునిపాడు: దాసరిపల్లిలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న భక్తులు


గుడ్లూరులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న హనుమాన్ భక్తులు


కారుమంచిలో అలంకరణలో స్వామివారు

గుడ్లూరు: హనుమాన్ జయంతి వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న రామాలయాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ భక్తులు మండల కేంద్రమైన గుడ్లూరులోని పెట్రోలు బంకు వద్ద నుంచి చెమిడిదిపాడు వద్ద ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వరకు జై హనుమాన్ అంటు బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఆలయంలో ఆంజనేయ స్వామికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్సై ప్రసాదరెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కందుకూరు అర్బన్: కందుకూరు పట్టణ ప్రజలు హనుమాన్ జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. జనార్ధనస్వామి దేవాలయంలో వేంచేసి ఉన్న అంజనేయ స్వామి, కనిగిరిరోడ్డులోని ఆయ్యప్పస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు.

టంగుటూరు: మండలంలోని కారుమంచి, జమ్ములపాలెం, టంగుటూరు తదితర గ్రామాల్లో స్వామి వారికి పూజలు నిర్వహించారు. అలాగే పలు గ్రామాల్లో అన్న సంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు.

పొన్నలూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముండ్లమూరివారిపాలెంలో స్వామి వారికి భక్తులు పాలాభిషేకాలు చేశారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మద్దిపాడు: గౌడాస్ కాలనీలో హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పొంగళ్లు పెట్టి నైవేద్యంగా సమర్పించారు

కొండపి: మండలంలోని కె. ఉప్పలపాడులో వేంచేసిన శ్రీరామదూత అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం హనుమజ్జయంతి ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కొండపిలో ప్రసన్నాంజనేయ దేవస్థానంలో హనుమజ్జంతి కార్యక్రమాన్ని కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

కొండపి: మండలంలోని కె. ఉప్పలపాడులో వేంచేసిన శ్రీరామదూత అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం హనుమజ్జయంతి ఘనంగా నిర్వహించారు. నాగవల్లి పత్రపూజ చేశారు.


పామూరు: ప్రత్యేక అలంకరణలో గంగాభవాని మూల విగ్రహమూర్తి, బొల్లావులు


కందుకూరు: తమలపాకులతో అలంకరించిన అంజనేయస్వామి

సింగరాయకొండ: సోమరాజుపల్లి పంచాయతీ సాయినగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో ఊళ్లపాలెం సర్పంచ్ పాకనాటి అనసూర్యమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ కుమారుడు సుబ్బారెడ్డి ఆర్థిక సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పామూరు: హనుమత్ జయంతి వేడుకలను భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తులు నియమనిష్టలతో ఉపవాసం ఉండి ఆంజనేయ స్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకుంటారు. ఈసందర్భంగా పట్టణంలోని శ్రీమదన వేణుగోపాలస్వామి దేవాలయంలోగల ఆంజనేయస్వామి ఆలయంతో పాటు మండలంలోని పలు ఆంజనేయస్వామి ఆలయాల్లో స్వామివారి మూలవిరాట్టుకు ఆకుపూజ, సింధూర పూజ, కథలి, చందన, పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందూ చైతన్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక వేణుగోపాలస్వామి దేవస్థానం నుంచి వైభవంగా ఆంజనేయ విగ్రహమూర్తికి ఉత్సవం, శోభాయాత్ర నిర్వహించారు.

కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, గుర్రం వెంకటేశ్వర్లు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కేవీ రమణయ్య, ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు వై.బాలకొండలరావు, గుత్తి వెంకటరాజా, దర్శి మస్తాన్‌రావు, ముప్పసాని రాఘవ, వరదా ఓబులేసు, పోకూరి బాలక్రిష్ణ, కె.సురేష్, యు.హరిబాబు, వి.బాబూరావు, ఓగూరి ఏడుకొండలు, ఇర్రి కోటిరెడ్డి, బొల్లా నరసింహారావు, జాజం శ్రీను, భక్తులు పాల్గొన్నారు.


సింగరాయకొండ: ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

గంగా భవాని తిరునాళ్ల ప్రారంభం

పామూరు: మండలంలోని మోపాడు రిజర్వాయరు వద్దగల గగాభవానీ ఆలయంలో శ్రీగంగాభవానీ అమ్మవారి తిరునాళ్ల ఆదివారం ఘనంగా ప్రారంభమయింది. ఈసందర్భంగా అర్చకులు గంగాభవాని మూల విగ్రహమూర్తికి పంచామృతాభిషేకం, చందనాభిషేకం, కుంకుమాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా అమ్మవారిని, బొల్లావులను ప్రత్యేకంగా తీర్దిదిద్దారు అదేవిధంగా ఆలయాన్ని ప్రత్యేక విద్యుద్దీపాలంకరణలో శోభాయమానంగా అలంకరించారు. భక్తులు పూజాకార్యక్రమాల్లో పెద్దసంఖ్యలో పాల్గొనగా దేవస్థాన కమిటీ ఆద్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

హనుమంతునిపాడు: మండలంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దాసరిపల్లి, నందనవనం హనుమంతాపురం గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ భవనం క్రిష్ణారెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి పాల్గొన్నారు.

కమనీయం కల్యాణం

పొన్నలూరు: మండలంలోని తేటుపేటలో కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు ఆదివారం స్వామి వారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు విజయభాస్కర్ స్వామివారి దంపతులకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


పొన్నలూరు: ముండ్లమూరివారిపాలెంలో పూజలు


మద్దిపాడులో ఆంజనేయస్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం


ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్న భక్తులు

నీటి ఎద్దడి నివారణకు చర్యలు


డీప్ బోర్ ప్రారంభిస్తున్న నాయకులు

పామూరు: మండలంలో నీటి ఎద్దడి లేకుండా చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చట్టుమడుగులో రూ.1.35 లక్షలతో ఏర్పాటు చేయనున్న నీటి వసతికి సంబంధించి ఆదివారం సాయంత్రం డీప్ బోర్‌ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బోర్ ఏర్పాటు, పైప్‌లు, కుళాయి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి నీటి సరఫరా చేయనున్నట్లు తెలిపారు. సర్పంచ్ బద్దిపూడి శారమ్మ, మార్కు, జె.గోవిందయ్య, కోడూరి రామసుబ్బారెడ్డి, గట్లా విజయ భాస్కర్ రెడ్డి, ఖాదర్‌బాషా, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

టంగుటూరు: వాహదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేకుంటే ప్రమాదాలకు గురవైవుతారని ఎస్సై ఖాధర్ బాషా హెచ్చరించారు. ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 62 మంది వాహనదారులకు ఇ- చలానా ద్వారా రూ. 8100 వేల జరిమానా విధించారు.

ఘనంగా మదర్స్ డే

కనిగిరి రూరల్: మదర్ థెరెస్సా సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం మదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక గార్లపేట రోడ్డులోని వృద్ధుల ఆశ్రమంలో మాతృ మూర్తులచే కేక్ కట్ చేయించి, స్వీట్లు, చీరలు పంపిణీ చేశారు. సేవా సమితి గౌరవాధ్యక్షుడు సయ్యద్, ఎస్.ఎన్. రసూల్, పసుపులేటి అరుణోధర్, పాశం పిచ్చయ్య, బీసీ సంక్షేమ సంఘ నాయకులు, థెరిస్సా సేవా సమితి నాయకులు ఎస్‌కే నాయబ్ రసూల్, ఈర్ల రామరాజు, పచ్చవ శేఖర్, మాజీ కోఆప్షన్ సభ్యులు పీర్ల మస్తాన్ వలి, బేరి భాస్కర్, కోమటిగుంట్ల శ్రీను, కంటు గురవయ్య, చెరుకూరి చిన కాశయ్య, వాగిచర్ల వెంకటేశ్వర్లు, డి. చెంచులు పాల్గొన్నారు.

వల్లూరమ్మకు విశేష పూజలు



టంగుటూరు: వల్లూరమ్మ ఆలయంలో ఆదివారం అభిషేకాలు, కుంకుమ పూజ, నిర్వహించారు. వల్లూరమ్మ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలే శ్రీనివాసులు, ఆలయ ఈఓ రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సత్కారం


విద్యార్థులను అభినందిస్తున్న కేశవరపు జాలిరెడ్డి

ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడులోని సాయి హైస్కూల్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఆదివారం సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర నాయకులు కేశవరపు జాలిరెడ్డి మాట్లాడుతూ పదిలో మంచి మార్కులు సాధించడం విద్యార్థులకు గర్వకారణం అన్నారు. ఇద్దరు విద్యార్థులు 592 మార్కులు సాధించి ఉలవపాడు మండలం పేరును రాష్ట్రంలో వినిపించేలా చేశారన్నారు. రాష్ట్రంలో 5వ ర్యాంకును సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి భవిష్యత్తును సాధించాలని ఆకాంక్షించారు. కరస్పాండెంట్ వెంకటశేషమ్మ, ప్రిన్సిపాల్ మౌనిక పాల్గొన్నారు.

12 మద్యం సీసాలు స్వాధీనం

సింగరాయకొండ: అనుమతులు లేకుండా మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్న బెల్టుషాపుపై ఆదివారం దాడి చేసి 12 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మహమ్మద్ ఫిరోజ్ ఫాతిమా తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండల కేంద్రంలోని పశువుల సంత సమీపంలో కూల్‌డ్రింక్ షాపు నిర్వహిస్తున్న ఆళ్ల రవింద్రరెడ్డి మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నాడన్న సమాచారంతో దాడి చేశామన్నారు. రవీంద్రరెడ్డి అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు ఎస్సై వివరించారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

గుడ్లూరు: విద్యతోనే ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఎస్సై ప్రసాదరెడ్డి అన్నారు. స్థానిక అభ్యుదయ పాఠశాలలో యశ్వంత్ సాయితేజ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో 10 వతరగతిలో ప్రతిభ చూపి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఆదివారం అభినందన సభ నిర్వహించారు. బసిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సలీంభాష విద్యార్థులకు అభినందనలు తెలియచేస్తున్నామన్నారు. బసిరెడ్డిపాలెం హెచ్ఎం సలీం బాష మాట్లాడుతూ సాఫ్ట్ వేరు ఇంజినీరుగా ఉద్యోగం చేస్తూ 25 సంవత్సరాల వయస్సులోనే అనారోగ్యంతో యశ్వంత్ సాయితేజ మృతి చెందడం బాధాకరం అన్నారు. పేద విద్యార్థులకు సేవా కార్యక్రమాలు చేపట్టామని ట్రస్టు చైర్మన్ సాయి తేజ తండ్రి అజయ్‌బాబు తెలిపారు. బసిరెడ్డిపాలెం పాఠశాల విద్యార్థులు నరాల జ్యోత్స్న (560)కు రూ. 6వేలు, మహాలక్ష్మీ (558) రూ. 4 వేలు నగదు, కావ్య (550) రూ. 3 వేలు, చైతన్య పాఠశాలకు చెందిన సభానా (577) రూ. 6వేలు, అమూల్య (567) రూ. 4వేలు, అంజన (560) రూ. 3 వేలు, అభ్యుదయకు చెందిన ప్రవీణ్ (556)కు రూ. 6వేల నగదు మెమోంటోలు, డిక్షనరీలు అందించారు.

ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

పీసీపల్లి: ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసించుటం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ దాసు ప్రసాద్ తెలిపారు. అన్ని ప్రైవేటు పాఠశాలలో ఒకటో తరగతి అభ్యసించుటకు నేడు, రేపటి లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 8555947357, 9441442651 నంబర్లను సంప్రదించాలని కోరారు.

జరుగుమల్లి (సింగరాయకొండ): ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, హెచ్ఐవీ పాజిటివ్ తల్లిదండ్రుల పిల్లలు 1వ తరగతిలో ప్రైవేటు పాఠశాలల్లో ఉచితంగా చేరటానికి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎంఈఓ బి. నాగేంద్ర వదన్ తెలిపారు. వివరాలకు 8978181949 నంబరుకు సంప్రదించాలని కోరారు.

వాహనాలకు జరిమానా

జరుగుమల్లి (సింగరాయకొండ): పాలేరు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలను అదుపులోకి తీసుకుని సెబ్ అధికారులు జరిమానా విధించిన సంఘటన శనివారం తెల్లవారుజామున జరుగుమల్లి మండల పరిధిలోని సతుకుపాడు గ్రామానికి సమీపంలో జరిగింది. పాలేరు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారంతో ఒంగోలు, సింగరాయకొండ సర్కిల్ పరిధిలోని సెబ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. మూడు టిప్పర్ లారీలు, ఒక ట్రాక్టరు, ఒక జేసీబీని అదుపులోకి తీసుకున్నారు. జరిమానా విధించినట్లు వివరించారు. ఒంగోలు సెబ్ ఎస్సై శివప్రసాద్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడులోని శాఖ గ్రంథాలయంలో వారం రోజులపాటు నిర్వహించిన పోటీల్లో విజేతలకు ఆదివారం బహుమతులు అందించారు. చిత్రలేఖనం, వ్యాసరచన, ముగ్గుల పోటీలు, డిక్టేషన్ పోటీలను వారం రోజులపాటు జరిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ పోటీలను నిర్వహించారు. మొత్తం 110 బహుమతులను అందించారు. దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమార్తె సుచరిత ఈ బహుమతులను అందించారు. గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు చేతుల మీదుగా వీటిని అందించారు.









పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు, గురువులు

పొన్నలూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 18 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. 2004–2005లో పది తరగతి చదివిన వీరంతా గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. గురువులైన ఎం. రాధాకృష్ణ శర్మ, సుబ్బారెడ్డి, కె. వెంకటేశ్వర్లు, డి. లక్ష్మీనారాయణ, సురేష్, శేషగిరిరావు, సత్యమూర్తి, ప్రసాద్, ఆత్రేయ, వీరాచారిలకు పాదాభివందన చేసి ఘనంగా సన్మానించారు. కలర్ ప్రింటర్‌ను బహూకరిస్తామని వాగ్దానం చేశారు.

కనిగిరి రూరల్‌లో..


ఎల్ఎంకే 1993 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు

కనిగిరి రూరల్: పట్టణంలోని ఎల్ఎంకే హైస్కూల్‌లో పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. పాఠశాలలో చదివిన 1993 పదో తరగతి సుమారు 30 ఏళ్ల తర్వాత అందరూ ఒక చోటికి చేరారు. భవిష్యత్తులో సామాజిక కార్యక్రమాలు చేపట్టే విధంగా ప్రణాళిక రూపొందించారు. ఉపాధ్యాయులు ఎం. వెంకటేశ్వరరెడ్డి, ఎం. బ్రహ్మయ్య, ఎస్. అచ్చిరెడ్డి, నారయ్య, శర్మ, ఏ. బ్రహ్మయ్య, ఉపాధ్యాయినిలు అరుణ పాల్గొన్నారు.

వైభవంగా అభయాంజనేయ స్వామి తిరునాళ్ల


విద్యుత్ ప్రభపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్


ఆలయంలో పూజలు చేస్తున్న చైర్మన్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, కౌన్సిలర్లు

కనిగిరి రూరల్: పట్టణంలోని కొత్తూరులో గల శ్రీ అభయాంజనేయ స్వామి తిరునాళ్ల మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. విశిష్ట పూజా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, కౌన్సిలర్ స్థానిక కౌన్సిలర్ తమ్మినేని సుజాత, కౌన్సిలర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, దేవకి రాజీవ్, పెన్నా ఏడుకొండలు, దాసరి మురళి, అచ్చాల శ్రీను, తమ్మినేని రామచంద్రారెడ్డి, శ్రీహరిరెడ్డి, కంటు గురవయ్య తదితరులు పాల్గొన్నారు. రాత్రికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ విద్యుత్ ప్రభను ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

కనిగిరి రూరల్: కొత్తూరు అభయాంజనేయ స్వామి గుడిలో ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదివారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నాయకులు ఎమ్మెల్యే బుర్రాను ఘనంగా సన్మానించారు. స్థానిక కౌన్సిలర్ తమ్మినేని సుజాత శ్రీ రాములరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, అచ్చాల శ్రీను, సుబ్బారెడ్డి, పాతకొట్టు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, చంటి, ఎం. దశరథరెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, తమ్మినేని రామచంద్రారెడ్డి, శ్రీ హరిరెడ్డి, సిద్దారెడ్డి, దేవకి రాజీవ్, కంటు గరవయ్య, మీరావలి, జి. ఆదిరెడ్డి పాల్గొన్నారు.











